**డీఎన్‌డీ మరియు యూసిసి రక్షణ**

**అయాచిత వాణిజ్య సమాచారాన్ని (యూసిసి) ఎలా నివారించవచ్చు?**

వినియోగదారులు అన్ని రకాల వాణిజ్య సమాచారాన్ని (కాల్‌లు మరియు ఎస్‌ఎంఎస్‌లు) పూర్తిగా బ్లాక్ చేయవచ్చు లేదా క్రింది ఏడు నిర్దిష్ట వర్గాల నుంచి వచ్చే యూసిసిలను మాత్రమే ఎంపిక చేసి బ్లాక్ చేయవచ్చు:

1. బ్యాంకింగ్ / బీమా / ఆర్థిక ఉత్పత్తులు / క్రెడిట్ కార్డులు
2. రియల్ ఎస్టేట్
3. విద్య
4. ఆరోగ్యం
5. వినియోగ వస్తువులు మరియు ఆటోమొబైళ్లు
6. కమ్యూనికేషన్ / ప్రసార మాధ్యమాలు / వినోదం / ఐటీ
7. పర్యాటకం మరియు విశ్రాంతి

   దీని కోసం నేషనల్ కస్టమర్ ప్రిఫరెన్స్ రిజిస్టర్ (ఎన్‌సిపీఆర్) లో, దీనిని డూ నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ) రిజిస్ట్రీ అని కూడా పిలుస్తారు, మీ ప్రాధాన్యతలను నమోదు చేయాలి.

**ఎన్‌సిపీఆర్‌లో నమోదు చేసుకునే విధానం ఏమిటి?**

**డీఎన్‌డీ నమోదు:**

యూసిసి వల్ల కలిగే అసౌకర్యాన్ని నివారించడానికి, వినియోగదారు అన్ని వాణిజ్య సమాచారాలను పూర్తిగా బ్లాక్ చేయవచ్చు లేదా తన ప్రాధాన్యత వర్గాల ప్రకారం ఎంపిక చేసి బ్లాక్ చేయవచ్చు. ఇందుకోసం ఈ క్రింది మార్గాలను ఉపయోగించవచ్చు:మీ టెలికాం సేవా ప్రదాత యొక్క యాప్ లేదా వెబ్‌సైట్,ట్రాయ్ డీఎన్‌డీ యాప్, 1909 కు కాల్ చేయడం లేదా ఎస్‌ఎంఎస్ పంపడం

**ఫిర్యాదు నమోదు చేసే విధానం ఏమిటి?**

**ఫిర్యాదుల నమోదు:**

1. డీఎన్‌డీలో నమోదు చేసుకున్నప్పటికీ స్పామ్ సందేశాలు లేదా కాల్‌లు వస్తే: మీ టెలికాం సేవా ప్రదాత యొక్క యాప్ లేదా వెబ్‌సైట్, ట్రాయ్ డీఎన్‌డీ యాప్, లేదా 1909కు కాల్ చేయడం లేదా ఎస్‌ఎంఎస్ పంపడం ద్వారా డీఎన్‌డీ ఫిర్యాదు నమోదు చేయండి.

2. మోసపూరిత సమాచారంగా అనుమానిస్తున్న కమ్యూనికేషన్ అందితే: గత 30 రోజులలో అందుకున్న ఏదైనా అనుమానాస్పద మోసపూరిత సమాచారాన్ని, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ (డీఓటీ) యొక్క చక్షు వేదికలో ఈ వెబ్‌సైట్ ద్వారా నివేదించండి:https://sancharsaathi.gov.in/sfc/

3. అప్పటికే ఆర్థిక మోసం లేదా సైబర్ నేరం జరిగి ఉంటే: మీరు ఇప్పటికే ఆర్థిక మోసం కారణంగా డబ్బు కోల్పోయి ఉంటే లేదా సైబర్ నేరానికి గురై ఉంటే, వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి లేదా ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి:https://www.cybercrime.gov.in